

పాండురంగనగర్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం

అల్లాపూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యాబుద్ధులతోపాటు ధార్మిక, సృజనాత్మకత అంశాల్లో ఆసక్తి చూపించడం హర్షణీయం అని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన కూకట్‌పల్లి నియోజకవర్గం, మోతీనగర్ పాండురంగానగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలోని సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన వివిధ అంశాలను తిలకించారు. అక్కడి విద్యార్థులు ప్రదర్శించిన రోవర్, రాడార్, చంద్రయాన్ నమూనాలు, ఆటోమేటిక్ కార్ పార్కింగ్ ఇండికేటర్, కార్బన్ ప్యూరిఫికేషన్, లేజర్ సెక్యూరిటీ అలారం, రివర్ క్లీనింగ్ బోటు, ఏటీఎం మిషన్, నియుస్మాటిక్స్ వంటి అంశాలు మంత్రితో పాటు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన రామాయణంలోని ముఖ్య ఘట్టాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ప్రసన్న వేంకటేశ్వర ఆలయంలో స్వామివారి కల్యాణం

కనులపండువగా శ్రీవారి కల్యాణం

కూకట్‌పల్లి: జనవరి 7(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బీడీ రామారావు తెలిపారు. శుక్రవారం దేవాలయంలోని కల్యాణమండపంలో శ్రీవారి కల్యాణం, అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించామన్నారు. సాయంత్రం నిత్యపారాయణం, నిత్యహోమాలు. పూర్ణాహుతి బలిహరణ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.



శంకుస్థాపన కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : భక్తి అనే భావం ప్రతి ఒక్కరిలో ఉండాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ అపర కర్మల భవనం వద్ద నూతనంగా శివాలయం (నీలకంఠేశ్వర ఆలయం)కు వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య శుక్రవారం కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, దేవాలయాలు ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని, సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ప్రజలు మానసిక ప్రశాంతత పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రా చార్య, కృష్ణారెడ్డి, సుబ్బారావు, పంచాంగేశ్వర్, ప్రతాప్ కుమార్, గోపాలరత్నం, కోదండ రామయ్య పాల్గొన్నారు.




కూకట్‌పల్లి శివాలయంలో పూజల్లో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

శివాలయంలో ఎమ్మెల్యే పూజలు

కూకట్‌పల్లి: జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పాత శివాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవగ్రహ నూతన మండప నిర్మాణంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల పెద్దభాస్కర్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దామోదర రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ నాయకులు



దామోదర రాజనర్సింహను కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న నాయకులు

బాలానగర్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు దామోదర రాజనర్సింహ్మను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ 30 ఏళ్ల దళితుల కలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందన్నారు. వర్గీకరణ బిల్లును ఆమోదింపచేసిన సీఎం రేవంత్‌రెడ్డి, సహచర మంత్రులు, స్పీకర్‌కు అభినందనలు తెలియచేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిటకోరు నరేశ్, రాజు, శివ పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

ఘనంగా ఆలయ వార్షిక వేడుకలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయ 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ వేడుకల్లో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన జరిగింది. కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, వెంగళరావు, సురభి రవీందర్‌రావు, మాధవరం రంగారావు, దొడ్ల రామకృష్ణగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



బాలాజీనగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ప్రారంభమయ్యాయి. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు, పరివార దేవతా మూర్తుల ప్రతిష్ఠ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

ఆన్‌లైన్ విద్యతో తీరనున్న ఆచార్యుల కొరత

- జేఎన్‌టీయూ అనుబంధ కాలేజీల విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు షురూ
- వర్చువల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించిన ఇన్‌చార్జి వీసీ బాలకిష్టారెడ్డి



వర్చువల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి వీసీ, పక్కన రిజిస్ట్రార్, రెక్టార్ తదితరులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో ఆచార్యుల కొరతను అధిగమించేందుకు వర్సిటీ ఉన్నతాధికారులు సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ క్యాంపస్ నుంచి సీనియర్ ఆచార్యులతో ఆన్‌లైన్ తరగతులను అందించేందుకు సన్నద్ధమయ్యారు. ఆచార్యుల కొరత ఎక్కువగా ఉన్న వనపర్తి, సిరిసిల్ల జేఎన్‌టీయూ కళాశాలల్లో విద్యార్థులకు విద్యాబోధనను మెరుగుపరచడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన వర్చువల్ ప్లాట్‌ఫాంను శుక్రవారం ఇన్‌చార్జి వీసీ డాక్టర్ బాలకిష్టారెడ్డి ప్రారంభించారు. ఇన్‌చార్జి వీసీ మాట్లాడుతూ.. క్యాంపస్‌లో విద్యార్థులకు అందుతున్న విద్యలో కనీసం 20 శాతం మేర గ్రామీణ ప్రాంతాల్లోని అనుబంధ కాలేజీల విద్యార్థులకు అందించేలా ఆన్‌లైన్ తరగతుల ప్రణాళికను రూపొందించామన్నారు. వర్చువల్ ప్లాట్‌ఫాం ద్వారా ఆన్‌లైన్ తరగతులు ప్రతి శుక్ర, శనివారాల్లో గ్రామీణ విద్యార్థులకు లభిస్తాయని వివరించారు. వివిధ కళాశాలల్లో ఆచార్యుల కొరత ప్రభావం విద్యా ప్రమాణాలపై పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా.. విద్యా ప్రమాణాల విషయంలో జేఎన్‌టీయూహెచ్ పేరు, ప్రతిష్ఠలను మరింత పెంచేందుకు అందుబాటులో ఉన్న వనరులను, సాంకేతికత పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నామని బాలకిష్టారెడ్డి అన్నారు. వర్చువల్ ప్లాట్‌ఫాం ద్వారా సబ్జెక్టుల బోధనకు వర్సిటీలోని అన్ని విభాగాల నుంచి ఆచార్యుల సహకారం అందడంతో ఆన్‌లైన్ తరగతుల నిర్వహణ సులభమైందన్నారు. త్వరలోనే పాలేరు, మహబూబాబాద్, మంథని, జగిత్యాల, సుల్తాన్‌పూర్ కళాశాలలకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరింపజేసేందుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యా బోధనతో పాటు అకడమిక్ సపోర్టు, కెరీర్ గైడెన్స్ లభించేలా చూస్తామన్నారు. తొలిరోజు ఆన్‌లైన్ తరగతుల్లో భాగంగా కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ హేమలత సెకండియర్ సీఎస్ఈ విద్యార్థులకు "ఆపరేటింగ్ సిస్టమ్" అంశాన్ని బోధించడం పట్ల విద్యార్థులు, అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెక్టార్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ కళాశాలల విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, వర్సిటీ డైరెక్టర్లు కామాక్షి ప్రసాద్, ఎస్వీ రమణ, శ్రీదేవి, రజిని, గిరిధర్, విజయకుమారి, సీనియర్ ప్రొఫెసర్లు సుప్రీతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో కవిత సందడి



కూకట్‌పల్లి ఆస్‌బెస్టాస్ కాలనీలో ఎమ్మెల్సీ కవితతో కాలనీవాసులు

కూకట్‌పల్లి: జనవరి 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూకట్‌పల్లిలో సందడి చేశారు. కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టాస్ కాలనీలో తెలంగాణ జాగృతి కన్వీనర్ స్వప్న నివాసంలో జరిగిన శుభకార్యానికి హాజరైన కవిత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్, జాగృతి కార్యకర్తలతో పాటు కాలనీవాసులు కవితతో ఫొటో దిగడానికి ఎగబడ్డారు. అందరితో సరదగా ఫొటోలు దిగి ఆమె అక్కడినుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నరేశ్, కార్యదర్శి వైస్ ప్రెసిడెంట్ నర్సింహా, కార్యదర్శి హుస్సేన్, రఫిక్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేడ్కర్‌కు నివాళులు

కూకట్‌పల్లి: జనవరి 7(ఆంధ్రజ్యోతి): రమాబాయి అంబేడ్కర్ జయంతి వేడుకల వారోత్సవాల్లో భాగంగా మూసాపేట మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అంబటిశ్రీనివాస్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాతపల్లి శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ సామాజికన్యాయం, సమానత్వం కోసం పోరాడుతున్న సమయంలో రమాబాయి అంబేడ్కర్‌వారికి అండగా నిలిచారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కర్క పెంటయ్య,విష్ణు, పాతపల్లి కృష్ణ, నర్సింగరావు, గోపాల్, అరుణ్, సాయి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

రమాబాయి అంబేడ్కర్ జీవితాన్ని భారతీయ మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని కూకట్‌పల్లి దళిత ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత మహిళలకు సూచించారు. రమాబాయి అంబేడ్కర్ 127వ జయంతిని సందర్భంగా ఫిరోజ్‌గూడ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసిన దళిత, స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అనిల్, పిఎస్. రాజు, ప్రభాకర్, పాల్గొన్నారు.

యువజన సంఘం ఆధ్వర్యంలో..

ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం గ్రేటర్ అధ్యక్షుడు కర్కనాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రమాబాయి అంబేడ్కర్ జయంతి వేడుకల్లో రమాబాయి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, అంబేడ్కర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాకయ్య, హెచ్ఏఎల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు భాస్కర్, నవీన్, అప్పల రాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



రమాబాయి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఉండనుందని ఆ శాఖ ఏ.ఈ.రాకేష్‌గౌడ్ తెలిపారు. లైన్ క్లియర్ నిర్వహణా పనుల, ఏబీ స్విచ్ ఎరెక్షన్ పనుల నిమిత్తం 11 కేవీ గాయత్రీనగర్ ఫీడర్ పరిధిలోని వివేకానంద నగర్, పర్వత్‌నగర్, గవర్నమెంటు హాస్పిటల్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు విద్యుత్ ఉండదు. అదేవిధంగా, 11కేవి అల్లాపూర్ ఫీడర్ పరిధిలోని గాయత్రీనగర్, జ్యోతినగర్, చంద్ర గార్డెన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

వసంతనగర్ పరిధిలో..

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్‌లో భాగంగా శనివారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, కేపీహెచ్‌బీ ఆరోఫేజ్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-1, సర్దార్‌పటేల్ నగర్, వసంతనగర్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2 ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌లో ఈనెల 9న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సీఈవో డా.యోబు తెలిపారు. జంట నగరాల పరిధిలో మెడ, నడుము, వెన్నెముక సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరానికి హాజరు కావచ్చన్నారు. స్పైన్ సర్జన్ డా. హిమాన్షు ఆర్.ప్రసాద్ కన్సల్టేషన్‌తో పాటు ఎక్స్‌రే, సిటీస్కాన్, ఎంఆర్ఐ స్కాన్, బోన్ మినరల్ డెన్సిటీ, న్యూరోపతి టెస్ట్‌లు ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అరుణ్‌కుమార్‌కు ఆర్థిక సాయం



అరుణ్‌కుమార్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న నర్వ పవన్

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న అరుణ్‌కుమార్‌కు శుక్రవారం ఆర్ఎస్ఎస్ కార్యకర్త నర్వ పవన్ రూ.50,555 ఆర్థికసాయం అందజేశారు. ఆపదలో ఉన్న వారికి ఎవరికి తోచిన సహాయం వారు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని చికిత్స అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ దవాఖానాలు, మెడికల్ కళాశాలల్లో బ్రెయిన్ స్ట్రోక్ చికిత్స గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, రేవతి, నాగలక్ష్మీ, అనూష, భాగ్య, గుడిమెట్ల సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తులం బంగారం ఏమైంది?

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే, చిత్రంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆడ బిడ్డలను మోసం చేసిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కూకట్‌పల్లి మండల పరిధిలోని కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ స్వామి, కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబీహాబేగంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆడపడుచులకు లక్ష రూపాయలతోపాటు తులం బంగారం ఇస్తానని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని సీఎం రేవంత్‌రెడ్డిపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విరుచుకుపడ్డారు. కూకట్‌పల్లి, బాలానగర్ మండలాల ఆడపడుచులకు ప్రభుత్వం నుంచి మంజూరైన 290 (రెండు మండలాలు కలిపి) కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కార్పొరేటర్లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నర్సింహ్మాయాదవ్, మందడి శ్రీనివాసరావు, పండాల సతీష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, సబిహాగౌసొద్దీన్, మహేశ్వరి శ్రీహరి, బాలానగర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, యుగంధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కరైజంగయ్య, ఇర్ఫాన్, మేకల హరినాథ్, భిక్షపతి, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో కలిసి గ్లాండ్ ఫార్మా డైరెక్టర్‌ను శాలువాతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావుతో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

మరో కార్యక్రమంలో..

ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ విద్యాసంస్థల కంటే దీటుగా నిర్మించి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన గ్లాండ్ ఫార్మా సంస్థను అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. చరబండరాజు కాలనీలో గ్లాండ్ ఫార్మా నిధులతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవానికి కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, గ్లాండ్ ఫార్మా డైరెక్టర్ రఘురామన్, వైస్ ప్రెసిడెంట్ సంపత్‌కుమార్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై స్కూలు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక స్పృహతో సొంత నిధులతో స్కూలు బిల్డింగ్‌ను నిర్మించి ఇచ్చిన గ్లాండ్ ఫార్మాకు విద్యార్థులందరూ రుణపడి ఉంటారన్నారు. అనంతరం స్కూలు హెచ్ఎం ఉపాధ్యాయులతో కలిసి రఘురామన్, సంపత్‌కుమార్‌ను శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లితండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

బాలానగర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): కులగణన, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బిల్లు ఆమోదాన్ని స్వాగతిస్తూ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. సలీం ఆధ్వర్యంలో వైజంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంపీ రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ్మ, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్న ప్రభాకర్‌గౌడ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ కిట్టు, మాజీ జనరల్ సెక్రెటరీ డి. రంగస్వామి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు చందు, కూకట్‌పల్లి నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ జే. రాజు, మహిళావిభాగం జనరల్ సెక్రెటరీ సాయిప్రణీత, యూత్‌కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బిల్లు ఆమోదంపై హర్షిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

ఫిట్‌నెస్ లేని మూడు వాహనాలు సీజ్



కూకట్‌పల్లి ఆర్టీఏ ఎంవీఐ శ్రీనుబాబు ఆధ్వర్యంలో శుక్రవారం కేపీహెచ్‌బీలో ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఒక స్కూల్ వ్యాన్, రెండు ఇతర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. స్కూల్, కాలేజ్ బస్సులు, వ్యాన్లకు ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ తప్పనిసరి అన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

72 ఏళ్ల రోగికి కోతలేకుండా వాల్వ్ రీప్లేస్‌మెంట్



వివరాలు వెల్లడిస్తున్న హార్ట్ స్పెషలిస్ట్ సుధీర్ కోగంటి

గచ్చిబౌలి, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): కార్డియాక్ కేర్‌లో ఇది పురోగతి.. తీవ్రమైన అరోటిక్ వాల్వ్ స్టెనోసిస్ ప్రాణాపాయంలో ఉన్న 72ఏళ్ల రోగికి కోత లేకుండా ట్రాన్స్కాథెటర్ అరోటిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ ప్రక్రియ ద్వారా సిటిజన్స్ హాస్పిటల్‌లో సీనియర్ కన్సల్టెంట్, హార్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ సుధీర్ కోగంటి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చాలా కాలం నుంచి కాలు వాపెక్కడం, డయాలసిస్ చేయాల్సిన అవసరం ఉన్న కిడ్నీ ఫెయిల్యూర్, గుండెసరిగా పనిచేయక బాధపడుతున్నా ఆస్పత్రికి తీసుకువచ్చారని తెలిపారు. దీంతో రోగికి అన్ని రకాల వైద్యపరీక్షలు చేసి సాధారణ ఓపెన్‌హార్ట్ సర్జరీ చేయడం కష్టమని నిర్ధయించి అరోటిక్ వాల్వ్‌ను మార్చే టీఏవీఆర్ ప్రక్రియ దీనికి మంచి పరిష్కారాన్ని అందించిందన్నారు. సర్జరీ చేసిన నాలుగు రోజుల తర్వాత రోగిని డిశ్చార్జ్ కూడా చేశామని తెలిపారు. ఆ తర్వాత రెండునెలలకు అతని గుండె, కిడ్నీ పనితీరు చాలా మెరుగుపడిందని పేర్కొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో అగ్రి వర్సిటీని తీర్చిదిద్దేందుకు కృషి : ఉపకులపతి

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని వర్సిటీ ఉప కులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య తెలిపారు. అమెరికాలోని ఆబర్న్ విశ్వవిద్యాలయానికి చెందిన ఉన్నతస్థాయి అధికారుల బృందం శుక్రవారం ఉప కులపతి అల్దాస్ జానయ్య, విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులతో పరిపాలన భవనంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ... అంతర్జాతీయ సంస్థలతో విస్తృతంగా ఒప్పందాలు కుదుర్చుకొని బోధన, పరిశోధన, రంగాల్లో పరస్పరం కలిసి పనిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమెరికా దేశంలోని అలబామా రాష్ట్రానికి చెందిన అబర్న్ విశ్వవిద్యాలయం ప్రతినిధి, మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ జార్జ్ ఫ్లవర్స్ నేతృత్వంలో వచ్చిన ప్రతినిధి బృందం ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం.బలరాం, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.యాకాద్రి, డీన్ పీజీ స్టడీస్ డాక్టర్ కె.బి ఈశ్వరీ, ఉన్నతాధికారులు డాక్టర్ వి.రాములు, డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ రఘురామిరెడ్డి, డాక్టర్ జమునారాణి, అబర్న్ విశ్వవిద్యాలయం డైరెక్టర్ డాక్టర్ షీనా స్టీవార్డ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వృశాంక్ రాఘవ్, డీన్ ఆఫ్ కాలేజీ ఆఫ్ ఫారెస్ట్రీ, వైల్డ్ లైఫ్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డాక్టర్ జానకి అలవలపాటి, ప్రొఫెసర్ డాక్టర్ గోవింద్ కన్నన్ పాల్గొన్నారు.

షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

హైదర్‌నగర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన షిరిడీ సాయిబాబా ఆలయం 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం వేడుకల్లో పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, వెంగళరావు, సురభి రవీందర్‌రావు, మాధవరం రంగారావు, దొడ్ల రామకృష్ణగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి వాల్వ్ మరమ్మతును పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : నార్నె

హైదర్‌నగర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నందమూరినగర్ కాలనీలో మంచినీటి సమస్యను, వాల్వ్ మరమ్మతులను శుక్రవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నందమూరినగర్‌లో చివరిలో ఉన్న ఆరు ఇళ్లకు నెల రోజుల నుండి మంచినీరు రావడం లేదని, దీనిపై స్థానికులు తనను కలిసి సమస్యను విన్నవించడంతో తక్షణం పరిశీలించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్య పరిష్కారమయ్యేలా కృషిచేస్తానని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, డివిజన్ పరిధిలో ఎక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ మేనేజర్ ప్రియాంక, వాటర్‌లైన్‌మన్ శ్రీకాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలి : కలెక్టర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చిన్నప్పటి నుంచి కష్టపడి చదివి ఆశించిన లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా గన్‌ఫౌండ్రీలోని మహబూబియా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏవో హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం సైకిళ్లు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు వారికి అల్పాహారం అందిస్తున్నామన్నారు.

అండర్ బ్రిడ్జి నాలా.. కష్టాలిలా..!

నెలల తరబడి పనులు



లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద అవస్థలు పడుతున్న వాహనదారులు

- వర్షాకాలం వరకైనా పూర్తయ్యేనా?
- లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ కష్టాలు

చందానగర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద కొనసాగుతున్న బాక్స్ నాలా నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో నిత్యం వేలాది వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే చాలు ఎగువ ప్రాంతం నుంచి వరదనీరు వచ్చి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద అవుట్‌లెట్ సరిగా లేకపోవడంతో బ్రిడ్జిలో నీరు నిలువడంతో ఇబ్బందులు పడ్డ సందర్భాలు అనేకం. దీనిని అధిగమించేందుకు అధికారులు బాక్స్ వరద కాల్వ నిర్మాణం చేపట్టారు. నిధులు కూడా మంజూరయ్యాయి. వానాకాలం పూర్తయ్యాక రూ.4కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించారు. కొన్నిరోజుల వరకు పనులు సాఫీగా సాగాయి. నెలల తరబడి పనులు సాగుతుండడంతో వాహనచోదకుల ఇబ్బందులు వర్ణనాతీతం. బ్రిడ్జి కింద నుంచి రాకపోకలకు వేర్వేరు మార్గాలు ఉన్నాయి. ఒక్క దానిని పూర్తిగా మూసివేయడంతో రాకపోకలు అంతా రెండో బ్రిడ్జి నుంచే సాగడంతో ఇరుకిరుకుగా మారింది.

నిర్మాణ పనులకు అడ్డంకులు ఇవే..

లింగంపల్లి అండర్ బ్రిడ్జికు లింగంపల్లి వైపు నగరానికి సరఫరా చేసే మెగా మంజీర పైప్‌లైన్లు ఉన్నాయి. నిర్మాణ పనులకు ఇవి అడ్డంకిగా మారాయి. మరోవైపు హుడా కాలనీ, సిటిజన్ కాలనీల నుంచి వచ్చే వరద నీరు కాలువ ఉంది. నిత్యం మురుగునీటితో కాల్వ నిండడంతో పనులు ముందుకు సాగడంలేదు.. మరోవైపు రైలు పట్టాలున్నాయి. భారీ వాహనాలు వచ్చి బ్రిడ్జికు డ్యామేజ్ కాకుండా గతంలో రైల్వే అధికారులు ఇనుప స్థంభాలను ఏర్పాటు చేశారు. అయితే భారీ వాహనాలు రాకుండా అధికారులు పనులు చేయాలని సూచించడంతో ఉన్న ఇనుప స్థంభాలను తొలగించి రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేశారు. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇబ్బందులు లేకుండా చూస్తాం

నిర్మాణ పనులకు ఉన్న ఆటంకాలను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ ముందుకు వెళుతున్నాం. రైల్వే, మంజీర పైప్‌లైన్లు, వరద నీటి కాల్వ తదితర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని అధిగమించుకుంటూ ముందుకు వెళుతున్నాం. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- ఆనంద్, డీఈ, శేరిలింగంపల్లి సర్కిల్

వానాకాలం వరకైనా పూర్తయ్యేనా?

రైల్వే అండర్ బ్రిడ్జి కింద వరద నీరు నిలువకుండా అధికారులు చర్యలు తీసుకున్నా పనులు నత్తనడకన సాగుతున్నాయి. మరో నాలుగు నెలల తరువాత వర్షాకాలం రానుండడంతో సమస్య పునరావృతం అవుతుందని స్థానికులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

హైదర్‌నగర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ల నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ పనులు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం, అధికారులతో వివేకానందనరగ్‌లోని తన కార్యాలయంలో పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి సర్కిల్‌లోని డివిజన్లలో నెలకొన్న సమస్యలు, పరిష్కారాలపై అధికారులతో చర్చించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలతో పనులు జరిగేలా చూడాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా టెండర్లు పూర్తయిన పనులను వెంటనే చేపట్టాలని, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాని తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్‌ఎంసీ అధికారులు ఎస్ఈ శంకర్‌నాయక్, ఈఈ దుర్గాప్రసాద్, డీఈలు ఆనంద్, విశాలాక్షి, ఏఈలు జగదీష్, రషీద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి సర్కిల్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, కూకట్‌పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50మంది లబ్ధిదారులకు రూ.50,05,800 చెక్కులను పంపిణీ చేశామని, అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, బ్రిక్ శ్రీనివాస్, పోతుల రాజేందర్, మారేళ్ల శ్రీనివాస్, పురేందర్‌రెడ్డి, కావూరి అనిల్, పోశెట్టిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

మాటలకందని భావాలు..





హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : వేయి మాటలు చెప్పలేని భావాన్ని ఓ చిత్రం చెబుతుందంటారు. ఆ భావోద్వేగాలను ఒడిసిపట్టాలంటే ఓపిక మాత్రమే కాదు కాస్త సృజన, ఇంకాస్త అవగాహన కూడా కావాల్సి ఉంటుంది. అవి ఉన్నాయి కాబట్టే ఎమోషనల్ ఫసెడ్స్ అంటూ ఆయన బంధించిన ఓ చిత్రం జాతీయ స్థాయిలో రెండు అవార్డులు గెలుచుకుంది. అవేనా, ఇలాంటి విభిన్నమైన, వినూత్నమైన భావోద్వేగాలను ఒలికించే చిత్రాలతో 'గ్యాలరీయా 2025' పేరిట మాదాపూర్‌లోని స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్‌లో నిర్వహిస్తున్న ఓ ప్రదర్శనలో తమ చిత్రాలను సైతం ప్రదర్శిస్తున్నారు ప్లేమ్యాక్స్ ఇంటరాక్టివ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, మారథానర్, ఫొటోగ్రాఫర్, కృష్ణ కలగర. ఈ ప్రదర్శనను శుక్రవారం సాయంత్రం తెలంగాణా వేర్‌హౌస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి ప్రారంభించారు. ఈ నెల 11 వరకూ జరుగనున్న ఈ ప్రదర్శన గురించి కృష్ణ కలగర మాట్లాడుతూ, ఫొటోగ్రఫీతో మానవ అనుభవాలను వెల్లడించే క్షణాలను ఒడిసిపట్టవచ్చు. ప్రతి ఫొటోగ్రాఫ్ ఓ కథను చెప్పగలదు. విభిన్న భావోద్వేగాలను పలికించగలదు, గుర్తింపునూ తీసుకురాగలదు. ఈ ప్రదర్శన ద్వారా తన చిత్రాలతో పాటుగా ఔత్సాహిక యువత చిత్రాలను కూడా ప్రదర్శిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణా ఫొటోగ్రాఫిక్ సొసైటీ నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలో ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లతో పాటుగా అనుభవజ్ఞులైన ఫొటోగ్రాఫర్లు సైతం తమ ఫొటోలను ప్రదర్శిస్తున్నారు.





రోడ్డు ప్రమాదంలో బీజేపీ సీనియర్ నేత దుర్మరణం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఆ పార్టీ సీనియర్ నేత కవాడిగూడకు చెందిన రంజరాజాగౌడ్(73) శుక్రవారం మధ్యాహ్నం చిక్కడపల్లి మెట్రో స్టేషన్‌వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. రంగరాజాగౌడ్‌కు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి.రాజు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో బీజేపీ సీనియర్ నేత రాగం రవికుమార్‌తోపాటు రంగరాజాగౌడ్ ద్విచక్రవాహనంపై బర్కత్‌పురాలోని బీజేపీ కార్యాలయానికి బయలుదేరారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్ నుంచి చిక్కడపల్లి మీదుగా బర్కత్‌పురకు వెళ్తుండగా చిక్కడపల్లి చౌరస్తాలో ఉన్న యూ టర్న్ నుంచి వేగంగా వచ్చిన ఆటో డ్రైవర్ రవికుమార్, రాజాగౌడ్ వెళ్తున్న వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టాడు. దీంతో వెనుక కూర్చున్న రాజాగౌడ్ కిందపడిపోగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను చికిత్స నిమిత్తం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి అక్కడినుంచి గాంధీ ఆస్పత్రికి తరలించారు. రాజాగౌడ్ అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వాహనాన్ని నడుపుతున్న రవికుమార్‌కు తీవ్రగాయాలయ్యాయి. సీసీ ఫుటేజీల ద్వారా ఆటో నంబర్, ఆటో డ్రైవర్ కోసం గాలిస్తున్నట్లు తెలిసింది. కాగా రాజాగౌడ్ అంత్యక్రియలు శనివారం జరుగుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డా.లక్ష్మణ్ హాజరౌతారని బీజేపీ నాయకులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ పిడమర్తి రవి

మందకృష్ణ పదవుల కోసం పనిచేసే వ్యక్తి: పిడమర్తి

హైదర్‌నగర్,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): మందకృష్ణ మాదిగ పదవుల కోసం పనిచేసే వ్యక్తి అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం వివేకానందనగర్, ఎఎస్‌రాజునగర్ కమ్యూనిటీ హాలులో సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మాదిగయాత్ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగ జేఏసీ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. మందకృష్ణ మాదిగకు దామోదర రాజనర్సింహ రూ.30 లక్షలు ఇచ్చాడని, రూ.20లక్షలు ఇవ్వనందుకే దామోదరను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. 11, 12శాతం అని సీఎంని అడగకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నాక ఇప్పుడు బీజేపీ కోసం 11శాతం అడుగుతున్నాడని 11శాతం ఉద్యమం కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే అంకితమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వస్తేనే విజయోత్సవ ర్యాలీ చేసుకున్న ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు పరుస్తూ అసెంబ్లీలో ప్రకటన చేసినా ఎందుకు సంబరాలు చేసుకోవడం లేదో అర్థంకాని పరిస్థితి ఆయనది అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బొర్రెల్లి సురేష్, రింగు రాంబాబు, జోగు గణేష్, మీసాల మహేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో పూజలు



పుష్పాలంకరణ దర్శనం ఇచ్చిన లక్ష్మీగణపతి స్వామి

చందానగర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 8గంటల పంచామృతాభిషేకాలు, 10గంటలకు లక్ష్మీగణపతి హోమం అనంతరం స్వామివారికి విశేష పూజలు ఆగమన శాస్త్ర యుక్తంగా చేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాల వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు మురళీధర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్,ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): వేమన కాలనీ 33/11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యానగర్, సురక్షాఎన్‌క్లేవ్, సురక్షాహిల్స్, శుభోదయకాలనీ, పద్మజాకాలనీ, సత్యఎన్‌క్లేవ్, అపర్ణహైటీ సర్వీస్‌లో విద్యుత్ ఉండదు. ఉదయం 11నుంచి 11.30గంటల వరకు వేమనకాలనీ, శిల్పాఎన్‌క్లేవ్, 12నుంచి 12.30గంటల వరకు కేఎస్ఆర్ఎన్‌క్లేవ్, పీజేఆర్ రోడ్‌నెంబర్ 2,4,6,8, మధ్యాహ్నం 1.30 నుంచి 2గంటల వరకు పీజేఆర్ఎన్‌క్లేవ్‌లో విద్యుత్ సరఫరా ఉండదు.

డైమండ్‌హిల్స్ సర్కిల్‌లో...

రాయదుర్గం, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): డైమండ్‌హిల్స్ సర్కిల్‌లో ఉదయం 11గంటల నుంచి 2గంటల వరకు డైమండ్‌హైట్స్ జవహర్ నవోదయ స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. 11నుంచి 12.30గంటల వరకు గోపన్‌పల్లితండా, ప్రతిమవిల్లాస్, ఎన్టీఆర్‌నగర్, తాజ్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

కేబుల్ కనెక్షన్ ఇస్తుండగా విద్యుత్‌షాక్ : వ్యక్తికి గాయాలు

రాయదుర్గం, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): కేబుల్ కనెక్షన్ ఇస్తుండగా ఓ వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలపాలైన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వట్టినాగులపల్లిలో జరిగింది. ఏఎస్సై సాయినాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. హాత్‌వే ఇంటర్నెట్ సంస్థలో పనిచేసే గురవయ్య (50) వట్టినాగులపల్లిలోని అపార్ట్‌మెంట్‌లోని ఓ ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ కింద నుంచి 4వ ఫ్లోర్‌కు లాగుతుండగా విద్యుత్ తీగలకు కేబుల్‌వైర్లు తగలడంతో మంటలు చెలరేగాయి. దీంతో గురవయ్యకు గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

చందానగర్, ఫిబ్రవరి7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేషపూజలు జరుగనున్నాయని ఆలయ కమిటీ తెలిపింది. ఈరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగే పూజల్లో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, పుష్పాభిషేకం తదితర కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ పూజారులు తెలిపారు. భక్తులు పూజల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

శిల్పారామంలో ఒడిశా క్రాఫ్ట్ మేళా ప్రారంభం

- ఆకట్టుకుంటున్న వస్త్రాలు, స్వీట్లు, చెక్కబొమ్మలు
- మూడు రోజులపాటు నిర్వహణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో ఒడిశా ఫుడ్ అండ్ క్రాఫ్ట్ మేళా ప్రారంభమైంది. శుక్రవారం నుంచి మూడు రోజులపాటు జరుగనున్న మేళాను మాజీ ఐఏఎస్ బీవీ ఆచార్య, ఎస్ఎండీసీ మాజీ డైరెక్టర్ డీకే మెహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒడిషా సంస్కృతి సంప్రదాయాలను నగరవాసులకు పరిచయం చేసేందుకు మేళాను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఒడిశా వాసులకు హైదరాబాద్ నగరం రెండో ఇల్లుగా ఉందని, ఇక్కడ ఎంతో మంది వివిధ రంగాల్లో పనిచేస్తూ ఏళ్ల తరబడి ఉపాధి పొందుతున్నారని చెప్పారు. భారతీయ కళలను దేశం నలుమూలల తెలియజేసేందుకు మేళాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఒడిశా స్వాభిమానిగా తాము ఉంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అటామిక్ ఎనర్జీ సీనియర్ సైంటిస్ట్ గగన్ బిహారీ రౌత్, యంగ్ టింకర్ ఫౌండేషన్ సీఈఓ అనిల్ ప్రధాన్, కియోలిస్ హైదరాబాద్ మెట్రో సీహెచ్ఆర్ఓ డాక్టర్ రీనాదాస్, తదితరులు పాల్గొన్నారు.



శిల్పకళావేదికలో స్టాల్స్ వద్ద మహిళలు

25 రకాల చెక్కబొమ్మలు

క్రాఫ్ట్‌మేళాలో మొత్తం 30 రకాల హ్యాండ్లూమ్ వస్త్రాలు, 25 రకాల చెక్కబొమ్మలు, గృహ అలంకరణలు, 18 రకాల స్వీట్లను ఏర్పాటు చేశారు. ఒడిషా రాష్ట్రంలో ప్రత్యేకత కలిగిన వస్తువులన్నింటిని మేళాలో ప్రదర్శించి అమ్మకాలు చేపడుతున్నారు. లకా, సింగకామా, డోక్రా ఆర్ట్, పిపిలి ఆపిలిక్యూ ఆర్ట్ వర్క్, రసగుల్లా, ముది మాన్సా స్వీట్లు అలరిస్తున్నాయి. మూడు రోజులపాటు జరిగే మేళాను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.




పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

జీడిమెట్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌నాయక్‌నగర్‌లో గల పెద్దమ్మ పోచమ్మతల్లి ఆలయ 20వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హాజరై, అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, బొబ్బ ప్రసాద్, ఆలూరి వెంకటశేషయ్య, రాజగోపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి, కొంపల్లి మాజీ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, గుబ్బల లక్ష్మీనారాయణ, పీవీ.భాస్కర్ రెడ్డి, దుర్గారావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. కొంపల్లి పురపాలకసంఘం పరిధిలోని రెండో వార్డులోని దుర్గమ్మ ఆలయంలో నిర్వహించిన దుర్గమ్మ మహంకాళి కల్యాణ మహోత్సవ వేడుకలకు మాజీ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్‌తో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ జే. మంజులా కుమార్‌గౌడ్, కృష్ణగౌడ్, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

మర్యాద పూర్వక కలయిక

బీఆర్ఎస్ శాసనసభ విప్‌గా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుతో కలిసి మాజీమంత్రి తారక రామారావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీకి అనుగుణంగా పనిచేస్తూ పార్టీ పెద్దలు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు.


గాజులరామారం ప్రభుత్వ పాఠశాల నూతన గదుల నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన కార్నివాల్ ఫౌండేషన్ సభ్యులు

ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

గాజులరామారం, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కార్నివాల్ ఫౌండేషన్ దత్తత తీసుకుంది. గతంలో విద్యార్థులు ఉండడానికి తరగతి గదులు, బాత్‌రూమ్‌లు, తాగునీటి సదుపాయాలు సరిగా లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను ఫౌండేషన్ వారికి తెలియజేయడంతో కార్నివాల్ ఫౌండేషన్ రూ.70 లక్షల నిధులను వెచ్చించి, నూతన గదుల నిర్మాణానికి శుక్రవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. మొదటిగా రెండు గదులను నిర్మించనున్నారు. ఆ తర్వాత రెండు మరో రెండు గదులు నిర్మించి మోడల్ పాఠశాలగా తీర్చి దిద్దేందుకు ఫౌండేషన్ వారు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాకీ కార్నివాల్ ఫౌండేషన్ డైరెక్టర్ అట్లూరి రాధిక, అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్, హెచ్ఆర్ బిందు, కాంట్రాక్టర్ రత్నేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయులు సురేష్, టీచర్లు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సంక్షేమసంఘం సభ్యులు

జర్నలిస్టు కాలనీలో లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ఠ

నిజాంపేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ జర్నలిస్టు కాలనీలోని లక్ష్మీగణపతి దేవాలయంలో శుక్రవారం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. వేద పండితులు నవీన్‌శర్మ బృందం లక్ష్మీగణపతి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేశారు. జర్నలిస్టుకాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు ఈ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి. శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్రచారి, సంక్షేమసంఘం సభ్యులు గోవింద రావు, సత్యనారాయణ, మల్లికార్జున్, శ్రీనివాస్‌రావు, జగదీశ్వర్‌గుప్త, దేవేందర్‌గుప్త, రాము, జీతయ్యలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి అయ్యప్పకాలనీ రోడ్డు నెంబరు 10లో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. విద్యుత్ స్తంభాన్ని వేసి కొన్ని సంవత్సరాలు కావడంతో అది ఒరిగిపోయి, తీగలపై ఆధారంతో నిలబడింది. గాలి వీచినప్పుడు అక్కడ ఉన్న ఇంటిపై పడిపోయే అవకాశం ఉందని, అధికారులు స్పందించి ప్రమాదం జరుగక ముందే కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


కూలిపోయేలా ఉన్న విద్యుత్ స్తంభం


పరికి చెరువులో మట్టిని నింపుతున్న దృశ్యం

చెరువు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కదిలిరావాలి

జీడిమెట్ల, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, గాజులరామారం ప్రాంతాల్లో విస్తరించి ఉన్న పరికిచెరువు నేడు అన్యాక్రాంతమౌతోందని, కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని కుత్బుల్లాపూర్ చెరువుల పరిరక్షణ కమిటీ నాయకులు కోరారు. శుక్రవారం జగద్గిరిగుట్టలో నిర్వహించిన సమావేశంలో ఉమామహేష్, సాయిపంతులు మాట్లాడుతూ 62 ఎకరాలు ఉండాల్సిన చెరువు ప్రస్తుతం 10 ఎకరాల లోపు ఉందని ఇప్పటికైనా దీనిని కాపాడుకోకపోతే బెంగుళూరుకు పట్టిన గతి మనకు పడుతుందన్నారు. హైడ్రా అధికారులు పర్యటించి పరిరక్షిస్తామని చెప్పినా ఇప్పటి వరకు తగు చర్యలు తీసుకోలేదు. కబ్జాదారులు చెరువును మట్టితో నింపుతున్నారని పేర్కొన్నారు. అన్ని పార్టీల నాయకులు ముందుకువచ్చి పరికి చెరువు పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పవన్, జంబు, మోహన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

గీత దాటుతున్న మైనర్లు

గాడిన పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే : పోలీసులు


ద్విచక్ర వాహనంపై వెళుతున్న మైనర్లు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : తెలిసీ, తెలియని వయస్సులో మైనర్లు రోడ్లపై వాహనాలతో చక్కర్లు కొడుతున్నారు. వేగంగా దూసుకుపోతూ ఆనందపడుతున్నారు. అనుకోకుండా రోడ్డు ప్రమాదం జరిగిందంటే ఆనందం కాస్తా విషాదంగా మారుతుంది. ఇలాంటి ప్రమాదాల్లో వీరే కాదు, ఎదుటి వ్యక్తుల ప్రాణాలకు ముప్పే. మైనర్ల డ్రైవింగ్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టిన పోలీసులు వారికి అవగాహన కల్పించి, తప్పులు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.





పర్యవేక్షణ అవసరం

పిల్లలు ఏమి చేస్తున్నారనే విషయం ప్రతి ఒక్క తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ పిల్లలు ప్రవర్తన, మనస్తత్వం ఎలా ఉంటుందో ఎలా తెలుసుకోవాలి. మిత్రులతో కలిసి వెళ్లినప్పుడు బయట అతని పరిస్థితులను గమనిస్తూనే వారిని గాడిన పెట్టాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలి.

వయస్సుకు మించి..

వాహనాలు నడపడంతోనే మైనర్లు ఆగిపోవడం లేదు. చాలామంది యువత సిగరెట్లు, మద్యానికి బానిసలవుతున్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ వయసులో ధూమపానం, మద్యపానంతో పాటు గంజాయి అలవాటు పడే అవకాశాలున్నాయి. సినిమా తరహాల్లో స్టంట్లు చేయడం, అలాగే వాహన సైలెన్సర్లను మార్చి విపరీతమైన శబ్దంతో దూసుకుపోవడం వంటి పనులు చేస్తున్నారు.

మైనర్లు.. 18 ఏళ్లలోపు వయసు గల పిల్లలకు చదువు, ఆటలు, ఇల్లు, దోస్తులు.. ఇవే వారి లోకం. కానీ ఇటీవల వయస్సు మించి పనులు చేస్తున్నారు. కొందరు మైనర్లు మద్యం తాగి రోడ్లపై ఇష్టానురీతిన వాహనాలు నడుపుతూ విన్యాసాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఇలాంటి వాటిపై సీరియస్‌గానే స్పందిస్తున్నారు. మైనర్లు తప్పు చేస్తే కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నాయి.

వాహనాలతో స్టంట్స్ చేయడం ముఖ్యంకాదు

ఇటీవల మా అబ్బాయి అజాగ్రత్త కారణంగా రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. తమ అజాగ్రత్త వల్ల ప్రమాదం సంభవిస్తే తల్లిదండ్రులు ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందోనని మైనర్లు తెలుసుకోవాలి. మిత్రుల మెప్పు కోసం ఇలాంటి చేయవద్దు. యువకులు తల్లిదండ్రులు చెప్పిన మాటలను విన్నప్పుడే మంచిమార్గంలో నడుస్తూ, వారి కలలను నెరవేరుస్తారు. వాహనాలను వేగంగా నడపడం, వాహనంపై స్టంట్లు చేయడం ముఖ్యం కాదు. రోడ్డు నియమాలను పాటించాలని సూచనలు చేస్తున్నా. కొంతమంది యువకులు పట్టించుకోకపోవడం వల్లనే ప్రమాదాల బారినపడి, తల్లిదండ్రులకు తీవ్ర శోకాన్ని మిగుల్చుతున్నారు. - **రాజయ్య, తండ్రి**

తల్లిదండ్రులు గమనించాలి



మైనర్ల విషయంలో ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలు డ్రైవింగ్ చెయ్యడం చట్ట రీత్యా నేరం. మైనర్లకు బండ్లు ఇచ్చి, ప్రమాదాలు జరిగినప్పుడు వారి తల్లి దండ్రులపై కేసులు పెడతాం.కావున పిల్లలు ఏమి చేస్తున్నారన్న విషయాన్ని తల్లి దండ్రులు గమనించాలి. - **సీఐ. నాగరాజు**

శింగనమల రమేష్‌బాబు చెప్పినవన్నీ అబద్ధాలే

● **ఫైనాన్షియర్ వైజయంతి భర్త సదానంద్**

పంజాగుట్ట, ఫిబ్రవరి7(ఆంధ్రజ్యోతి): కొమరం పులి, ఖలేజా సినిమాలను తమ పెట్టుబడితో తీసి, తమ డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఆ చిత్రాల నిర్మాత శింగనమల రమేష్ బాబు తమను మోసం చేశాడని ఆ చిత్రాల ఫైనాన్షియర్ వైజయంతి రెడ్డి భర్త సదానంద్ ఆరోపించారు. తన భార్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో తాను మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన తెలిపారు. కొమరం పులి, ఖలేజా సినిమాలకు తాము పెట్టుబడి పెట్టామని, ఆ సినిమాలు తీసి తాను నష్టపోయానని శింగనమల రమేష్ బాబు చెప్పడంలో వాస్తవం లేదన్నారు. శింగనమల రమేష్ బాబు విధానాల వల్లే షూటింగ్‌లు ఆలస్యమయ్యాయి కానీ, సినీ నటులు, దర్శకుల వల్ల కాదన్నారు. వారి వలన నష్టపోయినట్టు అతను ఆరోపించడంలో నిజం లేదన్నారు. 2008లో సుమారు 20 కోట్ల రూపాయలను ఆయా సినిమాలలో పెట్టుబడి కింద పెట్టామని, ఆ డబ్బులు తిరిగి రాక 14 సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నామ న్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సినీ ఫైనాన్షియర్ వైజయంతి రెడ్డి భర్త సదానంద్

తనతో పాటు మరికొందరు బాధితులు ఉన్నారని, వారిని కలుపుకొని పోరాటం చేస్తామన్నారు. త్వరలోనే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను కలుస్తామన్నారు. శింగనమల రమేష్ బాబును ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని సదానంద్ డిమాండ్ చేశారు.


పతకాలు సాధించిన క్రీడాకారులతో శివసేనారెడ్డి

అథ్లెటిక్స్‌లో 95 ఏళ్ల హైదరాబాదీకి మూడు పతకాలు

● **వెటరన్ అథ్లెట్లకు శాట్ చైర్మన్ శివసేనారెడ్డి అభినందనలు**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌లో తెలంగాణ వెటరన్ అథ్లెట్లు పతకాల పంట పండించారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో శాట్ చైర్మన్ శివసేనారెడ్డిని వీరు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరందరిని శివసేనారెడ్డి అభినందించి, ప్రభుత్వం తరపున తగిన గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత నెల 31 నుంచి ఈనెల 5వ తేదీ వరకు కేరళలో జరిగిన ఈ పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన 95 ఏళ్ల ఎం.ఎల్.ఎన్ రెడ్డి షాట్‌పుట్, డిస్కస్ త్రో, హ్యామర్ త్రోలో స్వర్ణ పతకాలు సాధించాడు. ఇదే క్రీడల్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) యు.కల్యాణి 60 ప్లస్ కేటగిరీ షాట్‌పుట్, డిస్కస్ త్రో స్వర్ణాలు, హ్యామర్ త్రోలో కాంస్య పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.


పాలబూత్ తొలగిస్తుంటే ఆందోళన చేస్తున్న మహిళ రాధికా

ఆక్రమణల పేరుతో పేదల బతుకులు కూల్చేస్తున్నారు!

● **ఉప్పల్‌లో ఫుట్‌పాత్‌ల తొలగింపు ఉద్రిక్తత**
● **పెట్రోల్ బాటిల్‌తో మహిళ ఆందోళన**

ఉప్పల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి): ఇరవై ఏళ్లుగా పాలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాను. ఆక్రమణల పేరుతో పేదల బతుకులనే అధికారులు టార్గెట్ చేస్తున్నారంటూ ఓ మహిళ ఆందోళన చేసిన ఘటన ఉప్పల్‌లో చోటుచేసుకుంది. ఫుట్‌పాత్ ఆక్రమణలను జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం తొలగింపు కార్యక్రమం చేపట్టారు. చిల్కానగర్ డివిజన్ కళ్యాణపురి పార్కు వద్ద ఫుట్‌పాత్‌పై పాలబూత్ నిర్మాణాన్ని తొలగిస్తుండగా జీహెచ్ఎంసీ వాహనాలకు అడ్డంగా బైఠాయించి పెట్రోల్ బాటిల్‌తో ఓ మహిళ హంగామా చేసింది. కొందరు బిల్డర్లకు న్యాయం చేసే క్రమంలోనే తమ జీవనాధారాన్ని కూల్చేస్తున్నారంటూ ఆందోళన చేపట్టింది. అధికారులు బాధిత మహిళలకు నచ్చజెప్పి కూల్చివేతలు చేపట్టారు. పేదల ప్రభుత్వంగా అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. శనివారం ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం ఉంటుందని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.


బయో మైనింగ్ పనులను పరిశీలిస్తున్న జె.శ్రీనివాసరావు

బయోమైనింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

దుండిగల్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ దొమ్మరపోచంపల్లి గ్రామం సర్వే నంబరు 120లో ఉన్న డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న బయో మైనింగ్ పనులను ఆర్‌డీఎంఏ హైదరాబాద్ జె. శ్రీనివాసరావు, కమిషనర్ వెంకటేశ్ నాయక్‌తో కలిసి పరిశీలించారు. సాగర్ మోటార్స్ చేపట్టిన బయోమైనింగ్ పనులను పరిశీలించి, 90 శాతం పూర్తయినట్టు అయన గుర్తించారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ సాద్విక్ ఉన్నారు.


బాధితుడికి ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం

నిజాంపేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. బాచుపల్లి వాసులు కెసిరెడ్డి బాల్‌రెడ్డిలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకునేందుకు తగిన ఆర్థిక పరిస్థితి లేదని ఆయనకు విన్నవించుకున్నారు. దీంతో కొలన్ హన్మంత్‌రెడ్డి రాష్ట్రమంత్రి శ్రీధర్‌బాబు ద్వారా బాధితునికి శస్త్రచికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసీ లేఖను మంజూరి చేయించారు. దీనికి సంబంధించిన పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి హన్మంత్‌రెడ్డి అందజేశారు.


అధికారులతో మాట్లాడుతున్న భరత్‌సింహారెడ్డి

కుత్బుల్లాపూర్‌కు త్వరలోనే బస్సు సౌకర్యం

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ గ్రామంలో రహదారులపై అక్రమ పార్కింగ్‌తో ఆర్టీసీ బస్సు రాక నిలిచిపోయిందని సీనియర్ సిటిజన్స్ సభ్యులు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డికి వివరించారు. స్పందించిన ఆయన కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ నర్సింహులు, జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ గ్రామంలో సీనియర్ సిటిజన్స్, అధికారులు, భరత్‌సింహారెడ్డిలు పర్యటించి రోడ్డుపై పార్కింగ్ చేస్తున్న వారికి ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. త్వరలోనే గ్రామానికి బస్సును నడిపిస్తామని డిపో మేనేజర్ ఆంజనేయులు సీనియర్ సిటిజన్స్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, మల్లేశం, గోపాలకృష్ణ, మురళీ, శ్రీరాములు, నరహరి, బుచ్చిరెడ్డి, దుర్గయ్య, ప్రతాప్, సందీప్‌గౌడ్‌లు పాల్గొన్నారు.


మదన్‌గౌడ్‌ని సన్మానిస్తున్న విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 7(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పదో తరగతి అభ్యసించిన అయిదో బ్యాచ్ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఫౌండర్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ముద్దాపురం మదన్‌గౌడ్, పూర్వ హెచ్ఎం కోలా ఈశ్వరయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు, చదువుకున్న పాఠశాలను మరువరాదని, ఉన్నత చదువులు అభ్యసించి పాఠశాలకు మంచిపేరు తీసుకొని రావాలన్నారు. పాఠశాలను వీడి ఎన్నో సంవత్సరాలు గడిచినా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ

నిజాంపేట్, ఫిబ్రవరి 7 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రగతినగర్ విద్యార్థి ప్రతిభ చాటాడు. ఏపీలోని విశాఖపట్నం కేంద్రంగా జరుగుతున్న రెండో అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ హైపర్ కప్ 2025లో ప్రగతి విద్యానికేతన్‌లో 4వ తరగతి చదువుతున్న దండుగుల శశిధర్ తన సత్తా చూపాడు. అండర్ పది సంవత్సరాల విభాగంలో పోటీపడిన శశిధర్ మూడోస్థానంలో నిలిచాడు. నిరుపేద వడ్డెర కులానికి చెందిన శశిధర్ కరాటే పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడంపై పట్ల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సెన్సీ కరాటే డో నిర్వాహకులు వేణుకుమార్ మాస్టర్ శిక్షణలో శశిధర్ శిక్షణ పొందుతున్నాడు.


కరాటే కోచ్‌తో మెడల్స్ సాధించిన శశిధర్

నేటి నుంచి కట్టమైసమ్మ జాతర



కోరిన కోర్కెలు తీర్చే మహిమ గల తల్లి సూరారం కట్టమైసమ్మ జాతర నేటి నుంచి జరగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. జాతరలో ఎటువంటి అసాంఘిక చర్యలు చోటుచేసుకోకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యాలు తలెత్తకుండా వసతులు కల్పించామని, భక్తులు తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

- షాపూర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయాలి



జీడిమెట్ల డివిజన్ హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీ వేంకటేశ్వర ఫంక్షన్‌హాల్ సమీపంలో మ్యాన్‌హోల్ నిండిపోయింది. దీంతో ఆ రహదారిలో మురుగు నీరు ఏరులై పారుతోంది. దీంతో అటుగావెళ్లే పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేసి, మురుగునీరు రహదారిపై పారకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

మర్యాద పూర్వక కలయిక



కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్‌ను న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు బక్క శంకర్‌రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)